RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 260 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 27, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఇంకోవాక్‌ను ఆవిష్కరించిన కేంద్రం

- కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆవిష్కరణ



న్యూఢిల్లీ,జనవరి26(ప్రజామంటలు): భారత దేశంలో తయారైన, ప్రపంచంలో మొట్టమొదటి నాసికా కోవిడ్ టీకాను గురువారం ఆవిష్కరించారు. దీనిని భారత్ బయోటెక్ తయారు చేసింది. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దీనిని కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, జితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మాండవీయ నివాసంలో జరిగింది. పరిమిత అత్యవసర వినియోగానికి నాసికా కోవిడ్ టీకా ఇంకోవాక్‌కు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతి గత ఏడాది నవంబరులో లభించింది. దీనిని వయోజనులకు హెటిరోలాగస్ బూస్టర్ డోస్‌గా వాడవచ్చునని తెలిపింది. భారత్ బయోటెక్ గతంలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఇంకోవాక్ ధర ప్రైవేట్ మార్కెట్లో రూ.800 కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.325గా నిర్ణయించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



## రాష్ట్ర అభివృద్ధికి రాజ్ భవన్ సహకరిస్తుంది..

- భవనాలు,ఫామ్‌హౌజ్‌ల నిర్మాణమే అభివృద్ధి కాదు
- తనంటే కొందరికి గిట్టక పోవచ్చు..
- తెలంగాణతో నాబంధం ముడిపడి ఉంది
- పతాకావిష్కరణలో గవర్నర్ తమిళసై పరోక్ష విమర్శలు

హైదరాబాద్,జనవరి26(ప్రజామంటలు):రాజ్ భవన్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రిపబ్లిక్ డే సందర్భంగా గవర్నర్ తమిళ సై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వం తరుపున సీఎస్ శాంతి కుమారి, డిజిపి అంజనీకుమార్ పలువురు ఉన్నతాధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై గవర్నర్ పరోక్ష

మిగతా... 2లో

### రాజ్యాంగ ఉల్లంఘనలపై కేంద్రానికి నివేదిక

- పాండిచ్చేరిలో గవర్నర్ తమిళసై కీలక వ్యాఖ్యలు

పాండిచ్చేరి, జనవరి26 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వంపై గవర్నర్ తమిళి సై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన తీరు చరిత్రలో నిలిచిపోతుం దని అన్నారు. ప్రభుత్వ వైఖరిపై కేంద్రానికి ఇవ్వాల్సిన రిపోర్టు ఇచ్చానని గవర్నర్ స్పష్టం చేశారు. రిపబ్లిక్ వేడుకలు జరపడం ఇష్టంలేని రాష్ట్ర సర్కారు వేడుకలు నిర్వహించక పోవడానికి చెప్పిన సాకు నవ్వు

మిగతా... 2లో



## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- త్రివర్ణ పతాకం ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అద్బెల్ ఫతా
- ఆకట్టుకున్న ఆర్మీ పరేడ్..

న్యూఢిల్లీ,జనవరి26(ప్రజామంటలు): కర్తవ్య పథ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం 21 గన్ సెల్యూట్ స్వీకరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అద్బెల్ ఫతా

మిగతా... 2లో





## ప్రగతిభవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జెండా ఆవిష్కరించిన సిఎం కెసిఆర్**

హైదరాబాద్,జనవరి26(ప్రజామంటలు): 74వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాఖ్యగా వర్ధిల్లుతున్న భారత దేశంలో ఫెడరల్ స్ఫూర్తి పరిఢవిల్లుతూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలస్తంభాలుగా పాలన సాగినప్పుడు మాత్రమే దేశంలో సంక్షేమం విలసిల్లి, మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. విభిన్న పూలతో కూడిన పుష్పగుచ్ఛం మాదిరి విభిన్న సామాజిక, సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచారాలతో భిన్నత్వంలో ఏకత్వాన్ని పొదిగిఉండటమే భారతదేశ ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకొంటూ మనకు మనం సగర్వంగా సమర్పించుకొన్న పవిత్ర రాజ్యాంగాన్ని ప్రతీ పౌరుడు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, ఆ ఆశయాలను సాధించేందుకు మరింతగా కృషి చేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సమానత్వంతో కూడిన సమర్థ, ప్రజాస్వామిక పాలన ద్వారానే దేశ రా జ్యాంగం ఆశించిన లక్ష్యం పరిపూర్ణంగా సిద్ధిస్తుందని తెలిపారు. సర్వసత్తాక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారత్‌లో రాజ్యాంగబద్ధ పాలనకు అంకురార్పణ జరిగిన

మిగతా... 2లో





## జగిత్యాల జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల జనవరి 26ఆ (ప్రజా మంటలు): 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కలెక్టర్ జి రవి వేడుకల కు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జగిత్యాల జిల్లాలో జరిగిన అభివృద్ధిని వివరిస్తు, ఎన్నో రంగాలలో జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్నా అధికారులకు, ప్రజాప్రతింధులకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను బహుకరించారు. జిలా ప్రగతిని వివరిస్తూ ప్రచురించైనా పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ జి రవి ఆవిష్కరించారు.

వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థిని విధ్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆహుతాల్నిఆకట్టుకొన్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే ఉత్తమ మహిళా సంఘాల నాయకురాళ్లను గౌరవిస్తూ, వారికి రావాల్సిన నిధులను అందజేశారు.

మిగతా... 2లో

## ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ పాలన






- పేదల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు
- రాజ్యాంగం ఎవరి పాత్ర ఏమిటో తెలియచేసింది
- మీడియాతో స్పీకర్ పోచారం, మండలి చైర్మన్ గుత్తా

హైదరాబాద్,జనవరి26(ప్రజామంటలు): గణతంత్ర దినోత్సవ వేడుకలను శాసనసభలో ఘనంగా నిర్వహించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండలి ఆవరణలో, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. శాసనసభ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పోచారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం అమలవుతున్నదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉన్నత బాధ్యతల్లో ఉన్నవాళ్లు తెలంగాణ అభివృద్ధిని గమనించకపోవడం బాధాకరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించేవారు కేంద్రం ఏం చేసిందో కూడా చెప్పాల్సి ఉంటుందన్నారు. కేంద్రం ఏం చేసిందని అడిగితే.. జాతీయ రహదారుల గురించి మాత్రమే మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కొందరికి కనపడకపోతే చేసేదేం లేదన్నారు. వ్యవసాయ క్షేత్రాలను, కొత్త

మిగతా... 2లో

### ప్రజానాడి





## జగిత్యాల ఎస్పీగా ఏ.భాస్కర్, 4వ బెటాలియన్ ఎస్పీగా సింధూ శర్మ బదిలీ





జగిత్యాల జనవరి 26 (ప్రజా మంటలు): జగిత్యాల జిల్లా కొత్త పోలీసు సూపరింటెండెంట్‌గా ఏ భాస్కర్ నియమించబడ్డాడు. ఇప్పటి వరకు ఎస్ పి గా ఉన్న సింధూ శర్మ 4వ బటాలియన్ ఎస్ పి గా బదిలీ అయ్యారు. కొత్తగా జిల్లా ఏర్పడ్డ తరువాత రెండవ ఎస్పీగా వచ్చిన సింధూ శర్మ దాదాపు ఐదు సంవత్సరాలు నిరాటం కంగా కొనసాగారు.

## టిఎస్ సెట్ తేదీల ఖరారు

మార్చి 13,14,15వ తేదీల్లో పరీక్షలు



హైదరాబాద్,జనవరి26(ప్రజామంటలు): తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్ (టీఎస్ సెట్) పరీక్షా తేదీలను ఉస్మానియా యూనివర్సిటీ ఖరారు చేసింది.

మిగతా... 2లో

## ప్రగతిభవన్, రాజ్‌భవన్‌కు పరిమితమైన గణతంత్రం

- విభేదాలకు రిపబ్లిక్ డే వేడుకలు వాడుకుంటే ఎలా
- వేడుకలు నిర్వహించాలని హైకోర్టు చెప్పాలా
- గవర్నర్‌కు వెంటనే కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి
- గాంధీభవన్ రిపబ్లిక్ వేడుకల్లో రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 26 (ప్రజామంటలు): రిపబ్లిక్ డే వేడుకలు ప్రగతి భవన్‌కు, రాజ్‌భవన్‌కు పరిమితం చేయడం ద్వారా కేసీఆర్ రాజ్యాంగాన్ని అవమానించారని పిసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. గవర్నర్, సీఎం మధ్య విభేదాలు ఉంటే మరో వేదికపై ప్రదర్శించాలి కానీ ఇలా గణతంత్రవేడుకలపై చూపితే ఎలా అన్నారు.

మిగతా... 2లో

## నేటినుంచే టీచర్ల బదిలీ ప్రక్రియ

- గైడ్‌లైన్స్ విడుదల చేసిన ప్రభుత్వం





హైదరాబాద్,జనవరి26(ప్రజామంటలు): గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం టీచర్ల బదిలీలు, ప్రమోషన్లపై గైడ్ లైన్స్విడుదల చేసింది. రాష్ట్రంలోని టీచర్ల బదిలీలకు సంబంధించిన జీవో నెం. 5 ను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జారీ చేశారు. అయితే టీచర్ల పదోన్నతులు, బదిలీల పక్రియ శుక్రవారం నుంచే ప్రారంభమవుతుందని వాకాటి అరుణ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు. దరఖాస్తులను ఆన్ లైన్ ఈ నెల 28 నుంచి 30 వరకు

మిగతా... 2లో

# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ విజయం

## ఫైనల్ కి చేరిన టీం లెవెన్ జట్టు అభినందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో మంజులక్క యువసేన ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ మ్యాచ్ లో టీం లెవెన్ జట్టు ఫైనల్ కి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్రెండ్లీ



మ్యాచ్ లో టీం లెవెన్ జట్టు, భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆడగా ప్రెస్ క్లబ్ విజయం సాధించింది. అంతకుముందు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి ఇరుజట్ల సభ్యులను అభినందించారు. ప్రెస్ క్లబ్ టీం నుండి విజయ్, రాజ్ కుమార్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా, గుడి కందుల కిషోర్ 22 పరుగులు చేయడంతో ప్రెస్ క్లబ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు టీం లెవెన్ జట్టు ఫైనల్ లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ క్రికెట్ టీం జట్టు కెప్టెన్ తాళ్లపల్లి సురేందర్, వైస్ కెప్టెన్ రమణారెడ్డి, జాన రమేష్, బుర్ర స్వామి, మాడుగుల రాజకుమార్, గుడికందుల కిషోర్, విజయ్, మాడుగుల సంతోష్ కుమార్, జక్కుల మల్లికార్జున్, చుంచు ఐలయ్య, అరుకాల అజయ్, గౌడ బాలాజీ, కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్, నల్లగొండ నాగరాజు, ఉడుత శ్రీనాథ్, కాశిరెడ్డి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఏఎస్ఐ నరసింహారెడ్డి**

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో



74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అయా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఏ ఎస్ఐ నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని క్రీడలు కూడా మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని మేధాశక్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, శోభారాణి, స్వరూప, ప్రసాద్, స్వరూప, అనిత, రమ్య, విజయ, వినయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం

# ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలు

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కొమ్మిడి మల్లారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ డిఎస్పి సంజీవరావు ఎన్నుకొని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్. మోహన్, పిట్టల రమేష్, వెంకటయ్య, శ్రీనివాసరావు, ఏ. రామస్వామి, అడ్వైజర్లు విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సండ్రాల్లపల్లిలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల జనవరి 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రాథమిక పాఠశాల సండ్రాల్లపల్లిలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో 74వ గణంత్ర దినోచవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీధుల గుండా ర్యాలీ నిర్వహించి జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు



దేశభక్తి గీతాలతో నృత్యాలు చేశారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేంకాసుల లక్ష్మి, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఎస్ఎమ్సి చైర్మన్ ఇత్నవేని మహేందర్, గ్రామస్తులు శ్రీనివాస్, జలంధర్, లింగారెడ్డి, లక్ష్మిరాజం, యువకులు యూత్ సభ్యులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ జనవరి 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాసంఘాలు, యువజన,మహిళా సంఘాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం. ఎ అస్.పి జనగామ మండల ఇన్చార్జ్ నీర్మాల భాస్కర్ మాదిగ, (స్టే) ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సందేన రవీందర్ మాదిగ, ఎం.అర్.పి.ఎస్ పట్టణ నాయకులు కంతి రాము మాదిగ, అంతగల్ల మధు మాదిగ, రాం మల్లయ్య మాదిగ, నాయకులు కన్నయ్య మాదిగ, వినయ్ మాదిగ, క్రాంతి మాదిగ, విద్యాసాగర్ మాదిగ, అంజి, సాగర్, బన్నీ, నితిన్, విశాల్, నర్సింహ, అనిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జనగామ పట్టణ ఆటో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఫయాజ్, జిల్లా అధ్యక్షులు జేరుపోతులకుమార్ హాజరై బస్టాండ్ యూనియన్ అంబేద్కర్ నగర్ యూనియన్ రైల్వే స్టేషన్ సాయి నగర్ గుండ్లగడ్డ ఆటో యూనియన్ లతో కలిసి జెండా ఎగుర వేశారు. ఎండి సర్వర్, బాలస్వామి, ఎండి సయ్యద్ మచ్చ శ్రీనివాస్, మారేపల్లి మోహన్, ఎండి అంజాద్, శ్రావణ్, గణపతి పాల్గొన్నారు. సినీనటుడు మాస్ మహారాజ రవితేజ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా రవితేజ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో గల వర్ధన్ ఆశ్రమం లో అనాధ చిన్నారులకు మావంతు సహకారంగా రవితేజ తరుపున పలు రకాల పండ్లు అందజేసి అనంతరం రవితేజ జన్మదిన వేడుకలను, గణతంత్ర దినోత్సవం వేడుకలు జనగామ జిల్లా రవితేజ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసర్ల భాను చందర్ అధ్వర్యంలో నిర్వహించారు. రవితేజ అభిమానులు గొట్టే సాంబ రాజు , పాకాల కిరణ్ కుమార్ పాకాల తరుణ్, పాల్గొన్నారు. శామీర్ పేట గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నిమ్మల స్వామి జెండాను ఆవిష్కరించారు. జనగామ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు మేకల కళింగరాజు చేతుల మీదుగా మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులకు ఐడీ కార్డులు 5 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ బాండ్లను అందించారు. ఈకాయర్యక్రమంలో సర్పంచ్ తాంద్ర స్వరూప సమ్మయ్య, గువ్వల ఉప్పలయ్య,చాపల నర్సింహులు, చేర్యాల సత్యనారాయణ, గుర్రాల నరేష్, గుర్రాల సురేష్, కొలిపాక రాజు, ఏది భాస్కర్, పిట్టల మహేందర్, మానెగల నరసింహులు, సోనబోయిన మహేష్, కొలిపాక మధు, గువ్వల పోచయ్య, నిమ్మల మధు, పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎర్ర గొల్లపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చిటాకొడుర్ పిఎసిఎస్ చైర్మన్ చిర్రా శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులకు నాలుగు కంప్యూటర్లు స్వంత ఖర్చులతో అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక దీపక్ రెడ్డి మరియు ఎంపీటీసీ స్వరూప ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ శ్రీనివాస్ ఎస్ ఎం సి చైర్మన్ మెరుగు శ్రీను వజ్జ పరుషరాములు పాల్గొన్నారు. జనగామలోని బతుకమ్మ కుంట నందు రన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రన్ ఇండియా ఫౌండేషన్ కమిటీ సభ్యురాలు సెక్రటరీ వాంకుడోత్ అనిత (జనగామ పట్టణ 2వ వార్డు కౌన్సిలర్) హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రన్ ఇండియా ఫౌండేషన్ కమిటీ సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు శాడ పోచయ్య, జాయింట్ సెక్రటరీ కసాబు రమేష్, మునుకుంట్ల రవి వైస్ ప్రెసిడెంట్ బొట్ల మురళీకృష్ణ సోషల్ మీడియా ఇన్చార్జి పానుగంటి రాజు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కర్రె శ్రీశైలం చిగురు నవీన్ రన్ ఇండియా ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు జనగామ పట్టణ టి.ఆర్.ఎస్ మహిళా అధ్యక్షురాలు బొల్ల స్వప్న, మరియా, పాల్గొన్నారు. జనగామ జిల్లా బమ్మెర గ్రామంలో శ్రీ పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ 74వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన గ్రంథాలయ నిర్వాకుడు డి . ఉపేందర్ పోతన సాహిత్య వేదిక అధ్యక్షులు మాన్యపుభుజేంధర్ గ్రామ సర్పంచ్ శ్రీ జలగం నాగభూషణం గారు ఉప సర్పంచ్ సుధాకర్ వార్డ్ మెంబర్లు .గ్రామ పంచాయితీ కార్యదర్శి పసునూరి రాజు ఆశా పాల్గొన్నారు. విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి కార్యాలయంలో కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబచారి జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు దీగోజు. నరసింహ చారి, పట్టణ



ఉపాధ్యక్షులు భత్తోజు సిద్దిరాములు, కోశాధికారి సాతల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు యూత్ కోశాధికారి ముమ్మాడి గణేష్ యూత్ కార్యదర్శి కాసోజు సంతోష్ సంఘ ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ పాల్గొన్నారు. గవర్నమెంట్ ఎడిట్ హైస్కూల్లో 74 గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండాను కార్యదర్శి, కరస్పాండెంట్ మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ఎగురవేశారు. హెచ్.ఎం. శోభ కిరణ్ కొత్తూరు వాసు నాగరాజు లగిశెట్టి విజయ్ రాజ్యలక్ష్మి శశికళ రమాదేవి నరసింహారెడ్డి పాల్గొన్నారు. జనగామ పట్టణ కుమ్మరులంతా ఏకమై జనగామ కుమ్మరి కుంటలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ కుమ్మర సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీ మడికొండ నర్సింహులు ప్రజాపతి, జనగామ వృత్తిదారుల అధ్యక్షులు ఏదునూరి బుచ్చయ్య ప్రజాపతి జనగామ నియోజకవర్గ అధ్యక్షులు జివిలికపల్లి కార్తీక్ కుమార్ ప్రజాపతి, జనగామ పట్టణ గౌరవాధ్యక్షులు ఏనుగు తల సోమేష్ ప్రజాపతి జనగామ పట్టణ ఉపాధ్యక్షులు జివిలికపల్లి యాదగిరి ప్రజాపతి, కల్పగిరి ఎల్లయ్య ప్రజాపతి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరుచునగండ్ల ఆంజనేయులు ప్రజాపతి ఎదునూరి రాజు ప్రజాపతి పట్టణ కోశాధికారి జివిలికపల్లి బాల నర్స య్య ప్రజాపతి పట్టణ కార్యవర్గ సభ్యులు వెలిశాల ఎల్లయ్య ప్రజాపతి ఉట్కూరి శంకర్ ప్రజాపతి దామెర అంజయ్య ప్రజాపతి దామెర గట్టయ్య ప్రజాపతి మడికొండ అబ్బయ్య ప్రజాపతి పట్టణ సలహా సభ్యులు తాడూరి కృష్ణ ప్రజాపతి, ఇజ్జగిరి భాస్కర్ ప్రజాపతి, రవి ప్రజాపతి మడికొండ వెంకటేష్ ప్రజాపతి పాల్గొన్నారు.

## పాతిపెట్టిన

# శవం వెలికితీత

మల్లాపూర్ జనవరి 26 (ప్రజామంటలు): ఈ నెల 21 న ఉదయం వీఆర్ఏ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మల్లాపూర్ ఎస్ఐ జి నవీన్, సగం పాతిపెట్టిన శవాన్ని తీయడానికి స్థానిక తహసిల్దార్ కి అభ్యర్ధన కాఫీని పంపడం జరిగినది. స్థానిక తాసిల్దారు మల్లాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల సహాయంతో అట్టి శవాన్ని బయటకు తీసి పరిశీలించగా అట్టి శవం మల్లాపూర్ గ్రామానికి చెందినటువంటి నూతికట్టు గంగారం అని అతని తమ్ముడు కుమారుడైనటువంటి రవి గుర్తించినాడు అట్టి శవాన్ని పరిశీలించి చూడగా ఎవరో నిందితులు అతని దారుణంగా హత్య చేసినట్టుగా కేసును నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన మెట్పల్లి సిఐ అట్టి దర్యాప్తులో భాగంగా అనుమానితులైన పిల్లి సత్యనరాయణ, ముద్దం నరేష్ ఎలాల గోవర్ధన్ ముగ్గురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నిందితులు తము చేసిన నేరాలని ఒప్పుకున్నారు హత్య చేసిన కారణాలను నిందితుల ద్వారా తెలుసుకునగ గత కొంతకాలంగా ముద్దం నరేష్ పిల్లి సత్యనారాయణ అనారోగ్యం కారణంతో ఆసుపత్రి పాలు కావడంతోపాటు తన కుటుంబంలో అనేక సమస్య లకు నూతికట్టు గంగారం చేతబడి చేశాడని అనుమానంతో అతడిని హత్య చేయాలని పథకం ప్రకారం 16 తారీకు రోజు అర్ధరాత్రి ముగ్గురు కలిసి గంగారం గొంతు పిసికి చంపి అట్టి శవాన్ని ఎవరికి తెలియకుండా చేయాలని కోపిగుట్ట సమీపంలో ఉన్న ఉపాధి హామీ గుంతలు పూడ్చి పెట్టినారని చెప్పినారు అనంతరం గంగారం ఊరికి వెళ్లదని నమ్మించడానికి గంగారం యొక్క బట్టలను నరేష్ ఇంటి వెనకాల కాల్చి గంగరం సెల్ ఫోన్ తీసుకుని మెట్పల్లి బస్టాండ్ వెళ్లి గంగారం యొక్క సెల్ ఫోను నిజాంబాద్ వైపు వెళ్ళు బస్సులో పడేసినారు అనంతరం మల్లాపూర్ తిరిగి వచ్చి నేరం చేయలేదని నమ్మించడానికి ప్రయత్నం చేసినారు. అట్టి నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగినది నిందితుల వద్ద నుంచి హత్య చేయడానికి ఉపయోగించిన రాయిని, శవాన్ని, తరలించిన మోటార్ సైకిల్ ని, బొంద పెట్టడానికి ఉపయోగించిన పారని వారు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై నవీన్ తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు

# అందుకున్న జనగం పూర్ణచందర్

**రిపబ్లిక్ డే సందర్భంగా వరంగల్ సి.పి. చేతుల మీదుగా అవార్డు**

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్యనిర్వహణ అధికారి




జనగం పూర్ణచందర్ వరంగల్ సి.పి. ఏవి రంగనాథ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశం సాపత్రాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యో గులకు, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, పాలకవర్గ సభ్యులు జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎంపిఓ నాగరాజు, మండల పంచాయతీ కార్యదర్శులు పూర్ణచందర్ ను అభినందించారు.

## బైకు చెట్టుకు ఢీకొని యువకుడి మృతి

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** బైక్ చెట్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం సైదాపూర్ మండలం పెర్కపల్లికి చెందిన యువకుడు లక్కర్సు అరవింద్ (29) తల్లిదండ్రులతో హుజరాబాద్ లో నివాసం ఉంటున్నాడు. వృత్తి రీత్యా మెడికల్ షాప్ లో పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం కొత్తకొండకు బైకుపై బయలుదేరాడు. కొత్తకొండ నుండి హుజూరాబాద్ కు తిరిగి వస్తున్న క్రమంలో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామ శివారులో మూలమలుపు వద్ద అజాగ్రత్తగా, అతివేగంతో బైక్ నడపడంతో చెట్టును ఢీకొని అక్కడికక్కడే అరవింద్ మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వారి తల్లిదండ్రులు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్



## తహసిల్దార్ ఉమారాణికి ఉత్తమ సేవా పురస్కారం

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు భీమదేవరపల్లి మండల తహసిల్దార్ పోలం ఉమారాణికి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వారికి అవార్డు రావడం పట్ల రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



## కృష్ణవేణి స్కూల్‌లో

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 26 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ న్యూ భోలక్ పూర్ కృష్ణానగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం వసంత (శ్రీపంచమి) పంచమి పర్వదినాన్ని సాంప్రదాయకంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ లో శ్రీసరస్వతీ అమ్మవారి ప్రతిమతో ఏర్పాటు చేసిన పూజా వేధిక వద్ద స్కూల్ లోని చిన్నారులకు, కొత్తగా అడ్మిషన్ తీసుకున్న చిన్నారి విద్యార్థులకు వేదపండితులు అక్షరాభ్యాసం చేయించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులకు అమ్మవారి ప్రతిమ కలిగిన ఒక వెండినాణెంతో పాటు 50 శాతం అడ్మిషన్ ఫీజులో డిస్కౌంట్ ఇస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు తెలిపారు. ఈ అవకాశం ఫిబ్రవరి 10 వరకు ఉంటుందన్నారు. అలాగే రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది జ్యోతి, విజయభాస్కర్, సంపూర్ణ, ఐలయ్య, నాగమల్లేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కాతుర్తి డాక్టర్ అహ్మద్‌కు ఉత్తమ అవార్డు

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హైమద్ కు ఉత్తమ డాక్టర్ అవార్డు హనుమకొండ జిల్లా సిపి డిఎంహెచ్ఓ చేతుల మీదుగా తీసుకోవడం జరిగినది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన హాస్పటల్ సిబ్బంది డాక్టర్కు అవార్డు రావడం వల్ల ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రత్యూష వర్ష, సిహెచ్ఓ జువేది, ల్యాబ్ టెక్నీషియన్ వీణ రమేష్, స్టాఫ్ నర్స్ మమతా సుకుమారి, నవీన్, రమేష్, ఏఎన్ఎంలు జ్యోతి, స్వప్న, మమత ఆశా వర్కర్లు రాధిక, సునీత, మమత, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.



## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన





అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులకు, భూమి పూజకు సంబంధించిన కార్యక్రమాన్ని గురువారం విశ్వేశ్వర ఆలయం (పాతశివాలయం) ప్రాంగణంలో నిర్వహించారు. అత్యంత వైభవంగా వేదమంత్రాలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులతో పాటు, వేద పండితులు, అయ్యప్ప స్వామి భక్తులు, స్థానికులు హాజరయ్యారు.


## బహుజన్ సమాజ్ పార్టీ

# "జ్ఞాన అఖండ జ్యోతులు" ముగింపు కార్యక్రమం

**జనగామ జనవరి 26 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో "జ్ఞాన అఖండ జ్యోతుల" ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా



కేంద్రంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ స్ఫూర్తితో స్వేచ్ఛ, అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ప్రజలకు భారత రాజ్యాంగ గొప్పతనం బహుజన్ సమాజ్ పార్టీ తరపున "జ్ఞాన అఖండ జ్యోతుల" కార్యక్రమం నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేశామని, విశ్వ విజ్ఞాని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద జ్ఞాన అఖండ జ్యోతులను నిర్విరామంగా వెలిగించామని అన్నారు.



**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రవికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి రాజేశం గౌడ్, చిత్రంలో అదనపు కలెక్టర్ మకరంద కూడా ఉన్నారు.**

# రాజ్యాంగ విలువలకు పెద్దపీట వేయాలి!

ఏటా వైభవంగా గణతంత్ర వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. రాజ్యాంగాన్ని గౌరవించుకోవడం మన విధి కనుక గణతంత్ర దినోత్సవాలను జరుపు కుంటున్నాం. కానీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా తెలంగాణ సిఎం కెసిఆర్ గణతంత్ర వేడుకలను కరోనా బూచి చూపి రాజ్‌భవన్‌కే పరిమితం చేయడం..హైకోర్టు మొట్టి కాయలు వేయడం చూశాం. గవర్నర్‌తో విభేదాలు వేరు..గణతంత్ర వేడుకలు వేరు అన్న విషయం మరచి కెసిఆర్ ప్రవర్తించారు. తమిళనాడులో, బెంగాల్లో గవర్నర్లతో ఆయా రాష్ట్రాల సిఎంలు విభేదిస్తూనే ఉన్నారు. అయినా గణతంత్ర వేడుకలను నిర్లక్ష్యం చేయలేదు. ఇది రాజ్యంగం ప్రకారం జరగాల్సిన కార్యక్రమం. గణతంత్ర వేడుకలను పద్దతి ప్రకారం జరపకపోవడం రకంగా రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుంది. ఎపిలో జగన్ కూడా గవర్నర్‌తో సఖ్యంగానే ఉంటున్నారు. ఎట్ హోమ్ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కెసిఆర్ గవర్నర్‌తో వ్యతిరేకతను ఇలా చూపడం ద్వారా తన సంకుచిత రాజకీయాలను బయటపెట్టుకున్నారు. గవర్నర్ వ్యవస్థను వ్యతిరేకించే వారు..సిఎంలుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ తెలంగాణలో అలా జరగడం లేదు. ప్రగతిభవన్ ముట్టడిస్తున్నా పట్టించుకోరు. ప్రజలను కలవరు. విపక్షాలు లేవనెత్తే అంశాలను సిఎంలు పట్టించుకుని..అందులో నిజం ఉందా లేదా అన్నది గ్రహించాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే.. పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారంలోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. నిజానికి ప్రజలకు ఏమి అవసరమో గుర్తించాలి. టీచర్లు ధర్నాలు చేస్తున్నా పట్టించుకోకుండా ఉండడం న్యాయమా అన్నది ఆలోచన చేయడం లేదు. విద్యుత్ సర్‌చార్జీలతో సామాన్యులు భారం మోస్తున్నారు. అయినా పట్టింపు లేదు. ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న పథక విన్యాసాలతో దేశ,రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేస్తోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపిలతో పాటు ప్రాంతీయ పార్టీలన్నీ బరి తెగిస్తున్నాయి. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న ఆర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ప్రభుత్వాలు ఉండడం లేదు. అమెరికాలో ఆర్థిక మాంద్యం లాగే మన వద్దా రాకుండా చూసుకోవాలి. ఉపాధి, ఉద్యోగరంగాలను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలి. అలాగే ఆహార ధాన్యాల



ఉత్పత్తి పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో స్వయం ఉపాధికి పెద్దపీట వేసే చర్యలు చేపట్టాలి. అయితే ఉన్న పరిశ్రమాలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మేస్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగిస్తున్నారు. 74వ గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్దిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికల వేళ చేస్తున్న వాగ్దానాల పట్ల గతేడాది సుప్రీం కోర్టు కన్నెర్ర చేసింది. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నాయని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని పేర్కొంది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఎన్నికలకు ముందు ప్రజానిధులుఉచిత తాయిలాలు పంచిపెడుతూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల నైజాన్ని ప్రజలు కూడా గుర్తించాలి. ఎందుకు ఉచితంగా తమకు పథకాలను ఇస్తున్నారో గుర్తించకపోతే విద్యుత్ ఛార్జీలు పెంచుతారు. ఆర్టీసీ ఛార్జీలు పెంచుతారు. ఇలా అన్నీ పెంచి మోయలేని భారాన్ని మోపుతారు. ఉచిత హామీల బడ్జెట్ సాధారణ బడ్జెట్‌ను మించిపోతోంది. ఎడాపెడా అప్పులు చేస్తున్నారు. ఉద్యోగుల జీతాలకు కటకటగా ఉంటోంది. ఎపిలో అయితే బటన్ నొక్కడమే అభివృద్ధి అని జగన్ ప్రచారం చేసుకుంటు న్నారు. జనాకర్షణ విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని ఇప్పటికే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇది చాలా తీవ్రమైన సమస్య. అధికారం కోసం... అధికార వనరుల పై పెత్తనం కోసం చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలు గా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ ఎపిలో బొక్కసం ఖాళీ చేసేసారు. దళిబంధు పేరుతో తెలంగాణలో చేసే విన్యాసం కూడా అలాంటిదే. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారంలోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం ఈ పదేళ్లుగా బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హరించి వేస్తున్నారు. మోడీతో సహా కెసిఆర్, జగన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. రాజ్యాంగా విలువలను తుంగలో తొక్కుతున్నారు. ప్రజలను బికారులుగా చేస్తున్నారు. రాజ్యాంగవేత్తలు సూచించిన మార్గాల్లో నడుస్తూ ముందుకు సాగాల్సి ఉంది. వ్యక్తిగత ఎజెండాలతో దేశాన్ని సంక్షోభంలోకి నెట్టరాదు. ప్రజలు, మేధావులు మేల్కోవాలి. లేకుంటే దేశం అప్పుల ఊబిలో కూరుకుని పోగలదు. రాజకీయ నాయకుల అధికారం కోసం మనం బలి కావద్దన్న చైతన్యం రావాలి. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూనే అందులోనుంచి బయటపడకుండా రాజకీయ నేతలు ముందుకు సాగాల్సి ఉంటుంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఉపాయము

లక్ష్మీ యాదగిరి భార్యాభర్తలు. వాళ్లకు ముగ్గురు పిల్లలు. వారి ఇల్లు అడవికి దగ్గరగా ఉంది. అవి వేసవి కాలపు రోజులు. పిల్లలు అమ్మగారి ఊరికి పోయినారు. ఇంట్లో తల్లిదండ్రులు మిగిలినారు.

పిల్లలు లేకపోవడంతో ఇల్లంతా వెలతిగా ఉంది. ఒకదాన్ని ఎలా ఉంటావో. నేను పని మీద సిద్దిపేటకు పోతున్నాను. రాత్రి వస్తానో రానో





అన్నాడు లక్ష్మితో యాదగిరి.

అమ్మో రాత్రి అవుతుంది. ఈయన త్వరగా వస్తే బాగుండు అని దర్వాజాల కూసుంది. దారి వైపె చూస్తుంది లక్ష్మీ. ఊరిలో దొంగలు పడుతున్నారని మొన్న రాజయ్య అన్నాడు. ఇద్దరు ముగ్గురు ఇళ్లలో కూడా పడ్డారట. ఒక్కతినే ఉన్నాను. దొంగలు వస్తే ఎలా నా పని గోవిందే.

అయినా ఇంట్లో బంగారము డబ్బులు ఏమున్నాయని ధైర్యం చెప్పుకున్నది. నరసవ్వ దొంగలకు చెప్పే లాభం అన్నది కదా. మంచి గున్నవి ఏమైనా తీసుకుపోతారు. పిల్లల పుస్తకాలు కొత్త బ్యాగులు మొన్ననే తెచ్చుకున్నారు. ఎవరో దాయమన్నారని ఇంట్లో డబ్బులు కూడా పెట్టిండు. నా మీద బంగారం ఉండనే ఉంది. భయంతో కింద మీద అవుతుంది

నిద్ర అసలు రావడమే లేదు చంద్రుడు వెన్నెల మసక మసకగా కాస్తున్నాడు. దూరం నుండి చెట్లు గాలికి ఊగడం కూడా కనబడుతున్నది. రెండు ఆకారాలు ఇటు వైపే వస్తున్నాయి. వారిని ఇంట్లోకి రాకుండానే తరిమి వెయ్యాలి.

అరే యాదగిరి ఇయాల సిద్దిపేటకు పోతానని బస్సు ఎక్కాడు. నేను చూశాను. మళ్ళీ రాలేదు అన్నాడు ఒకడు. ఆడది ఒకతే, పిల్లలు కూడా లేరు. మనకు మంచి అవకాశం అన్నాడు.

మీ అన్న పండుకున్నాడా అని లక్ష్మి మెల్లగా అంది.

దొంగలు విన్నారు. అరేయ్ యాదగిరే కాదు వాళ్ళ అన్న కూడా ఉన్నాడు. ఇలా దొరుకుతే మన పని అంతే. ఏమో అంటుంది. మెల్లగా విందాం అన్నాడు

ఒక దొంగ. మొన్న మీ అన్న ఎవరినో చితక బారదినాడట కదా. ఎంతైనా మీ అన్న ధైర్యవంతుడే అంది లక్ష్మి. బతికుంటే బలిసాకు తిని బతకవచ్చు. ఈరోజు ఈ ఇల్లు వద్దురా. లేచిన గడియ బాగుంది. మనకు ఆమె మాటలు వినబడ్డాయి. లేకపోతే అంటూ దొంగలు కాలికి బుద్ధి చెప్పారు. హమ్మయ్య నా పతకం పారింది. అనుకుంది.

– పెందోట వెంకటేశ్వర్లు
సిద్దిపేట

## తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు కేశవరావు జాదవ్

### జనవరి 27... కేశవరావు జాదవ్ జయంతి

కేశవరావు జాదవ్ (జనవరి 27, 1933 – జూన్ 16, 2018) తెలంగా ణ ప్రత్యేక రాష్ట్ర తొలి ప్రతిపాద కులలో ఒకరైన ప్రముఖ సీనియర్ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కేశవ రావు జాదవ్. తెలంగాణ సాయుధ పోరాటం, ముల్కీ ఉద్యమం, జై తెలంగాణ పోరాటంతో పాటు తెలంగాణ తొలి, మలి దశ ఉద్య మాలలో చురుగ్గా పాల్గొన్న నిఖార్సయిన నాయకుడు. తొలి తరం తెలంగాణ ఉద్యమ కారుని గా, అణగారిన వర్గాల పక్షపాతిగా, పౌరహక్కుల సంఘం నేతగా గుర్తింపు పొందాడు.

పత్రికా రచయితగా, సంపాదకునిగా, చరిత్రకారుని గా, కవిగా, హక్కుల ఉద్యమకారునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా, 'లోహియా విచార్ మంచ్' స్థాపకు నిగా, 'సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితి'



స్థాపకునిగా, సోషలి స్టు ఉద్యమ నాయకునిగా ఆయన కృషి, పట్టుదల, అకుంఠిత కార్య దీక్ష, రాజీలేని పోరాట పటిమ మరవ లేనివి. కేశవరావు జాదవ్ 1933, జనవరి 27న శంకర్‌రావు, అమృత దంపతులకు హైదరాబాదు పాత బస్తీ లోని హుస్సేనీ ఆలంలో జన్మించాడు.

ఎమర్జెన్సీలో హైదరాబాద్‌లో మొట్ట మొదటి అరెస్టు జాదవ్ దే కావడం గమనార్హం. 1952 నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమాన్ని నిర్వహించిన వారిలో ప్రముఖుడైన కేశవరావు 1975 ఎమర్జెన్సీ సమయంలో 18 నెలలపాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. తెలంగాణ పోరాటంలో 1960, 70 దశకా ల్లో విశేషమైన పాత్ర పోషించిన ఆయన, తెలంగాణ ప్రజలకు జరిగి న అన్యాయాన్ని ఎత్తి చూపుతూ, ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను సంఘటితం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించాడు. ఒలింపస్' అనే పత్రికను తెలంగాణ ఉద్యమానికి, విద్యార్థుల కార్యక్రమాలకు బాసటగా నిలుస్తూ వెలువరిం చాడు. 1969 ఉద్యమంలో క్రియా శీలకంగా పని చేశాడు. 1952 ముల్కీ ఉద్యమం నుంచి పోరాటం మొదలై, ఉపాధ్యాయ ఉద్యమా లలో భాగస్వామి అయినాడు.

2006లో తెలంగాణ జన ఐక్య కార్యాచరణ సమితి, 2008లో తెలంగాణ జన పరిషత్‌లో కీలక పాత్ర పోషించాడు. టు వర్డ్స్ మ్యాన్ కైండ్ (ఇంగ్లీషు), యువ పోరాటం (హిందీ) పత్రికలను నడి పాడు. భాషా సమస్య, మార్క్స్– గాంధీ– సోషలిజం (ఇంగ్లిష్), లోహి యా ఇన్ పార్లమెంట్ పుస్తకాలను వెలువరిం చాడు. నక్సల్స్ కు, ప్రభు త్వానికి మధ్య జరిగిన చర్చలలో కీలక భూమిక పోషించాడు. అట్ట డుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్‌కు కేశవరావు నాయ కత్వం వహించాడు. తెలంగాణ మలి దశ ఉద్యమం లోనూ జేఏసీ ద్వారా జయశంకర్, కోదండ రామ్‌తో కలిసి కేశవరావు జాదవ్ పని చేశాడు. ఆయన పౌరహక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జన పరిషత్ కన్వీనర్‌గా బాధ్యత లు నిర్వర్తించాడు. సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరు డిగా జాదవ్‌కు గుర్తింపు ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీషు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన కేశవరావు జాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశాడు.

తెలంగాణ ప్రజలకు జరిగిన సవతి తల్లి ప్రేమను ఎదిరించాడు. నిరసించాడు. ఒకనాడు నైజాం ఏలుబడిలో ప్రాంతీయులకు ఇంగ్లీష్ భాష రాదని ఇక్కడ ఉద్యోగాలు చేయడానికి మద్రాసీ, బెంగాలీ, ఉత్తర భారతీయులను వేల సంఖ్యలో తీసుకువచ్చి ఉద్యోగాలు ఇవ్వడం, ఈ తతంగం ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక కూడా కొనసాగిన నేప థ్యంలో... కేశవ రావు తన నిరసన గళాన్ని ఎత్తి వినిపించాడు. "మొద టి భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు తెలుగు అర్థమవు తుందని, తెలుగు రాయ గలరనీ, చదవ గలరనీ, అట్లాంట ప్పుడు అడ్మినిస్ట్రేషన్ ఇంగ్లీష్‌లో ఎందుకు సాగాలనీ? అంతా ఇంగ్లీష్ లోనే సాగాలి అనుకున్నప్పుడు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశం, లక్ష్యం ఏమిటని ప్రశ్నించా డు. రమీజాబీ ఉదంతానికి నిరసన గా ఉద్యమాలు నిర్వహించాడు. 1968 నుంచి చనిపోయే నాటి వరకూ తెలంగాణ ఉద్యమంతో మమేకమయినాడు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా జరగాల్సిన పనుల గురించి గొంతు వినిపిస్తూనే ఉన్నాడు. చెన్నారెడ్డి లాంటి నాయకులతో విభేదించాడు. చెన్నారెడ్డికి పోటీగా 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి' అనే పార్టీని స్థాపించిన వారిలో జాదవ్ కూడా ఒకరు.

తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా, పీయూసీఎల్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా, పౌర హక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జనపరిషత్ కన్వీనర్ గా, సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరు డిగా గుర్తింపు పొందాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కేశవరావు 2018, జూన్ 16న మరణించాడు.




–ఆర్కె సంగనభట్ల
9440595494

# దుబారా పథకాలకు కళ్లెం వేసేదెవరు..!

ప్రత్యేక తెలంగాణ ఏర్పడక ముందు నీళ్లు..నిధులు..నియామకాలు అంటూ ఊదరగొట్టిన కెసిఆర్ ఇప్పుడు తెలంగాణలో ఈ మూడు లక్ష్యాలు నెరవేరాయన్న ధోరణిలో ఉన్నారు. తెలంగాణ అంతా బంగారుమయం అయ్యిందన్న భావనలో ఉన్నారు. మనం అడక్కుండానే కాళేశ్వరం కట్టి అది ప్రజలకోసమే అన్నారు. అలాగే ఉచిత విద్యుత్ దుబారాను అరికట్టడం లేదు. అప్పులు, వడ్డీల సంగతి సరేసరి. దాంతో ఇతర పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులకు కటకట ఏర్పడుతోంది. దీనికితోడు నిరుద్యోగ సమస్య వెన్నాడుతోంది. కిలో రూపాయి బియ్యం పథకం, రైతుబంధు తదితర పథకాలను తక్షణం సమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది. లేకుంటే మరింత ఆర్థిక బారం తప్పేలా లేదు. రైతుబంధు ముసుగులో వేలకోట్ల దుర్వినియోగాన్ని ఆపడం లేదు. రూపాయికే కిలో బియ్యం పథకంతో దుబారాను అరికట్టడం లేదు. రైతులు గిట్టుబాటు ధరలు కావాలన్నా..ధాన్యం కొనుగోళ్లు చేయాలన్నా సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. అంటే పథకాలన్నీ ఓట్లను రాల్చేలా ప్రవేశ పెట్టడం నేర్చుకున్నారు. ధనిక రాష్ట్రం కాస్తా ఇప్పుడు అప్పుల ఊబిలో మునగడానికి సిద్ధంగా ఉంది. ఉచిత పథకాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా పాలకులు మేల్కోవడం లేదు. ఇక్కడ కెసిఆర్, ఎపిలో జగన్ చేతికి ఎముక లేదన్న చందంగా అటుఇటుగా ఒకే తరహా పథకాలతో ప్రజల్లో దానకర్ణుడిలా పోజులు పెడుతు న్నారు. ప్రత్యేక విమానాల్లో విహరించడం మొదలు అధికారం కోసం ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగగా ఖర్చు చేస్తున్నారు. ఎన్నికల్లో లబ్ది కోసమే దళితబంధు పథకాన్ని ప్రారంభించామని ఇటీవల సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు చూసిన తరవాత కూడా ప్రజలు గ్రహించడం లేదు. దళితబంధు మాత్రమే కాదు.. రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, పంటరుణాల మాఫీ, రైతుబీమా.. కిలో రూపాయికే బియ్యం వంటివన్నీ ఉచిత పథకాలే. ఎన్నికల సందర్భాల్లోనో, ఇతర రాజకీయ పరిస్థితుల్లోనో ప్రజలను ఆకర్శించేందుకు కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తున్నవే. వీటిలో అనుత్పాదక ఉచిత పథకాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు దాదాపుగా మూడు లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఉచిత పథకాల నిధుల భారంతో భారం తడిసి మోపెడు అవుతోంది. కేసీఆర్,జగన్ అందచేస్తున్న నగదు బదిలీలు అంతాఇంతా కాదు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వేల కోట్ల రూపాయలతో కొత్త కొత్త పథకాలు తెరమీదకు తెస్తోంది. కేసీఆర్ రాక ముందు కూడా రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ఉన్నాయి. వాటికి కేసీఆర్ జోడించిన కొత్త పథకాల బరువు ఏటా రూ.45 వేల కోట్ల పైమాటేనని లెక్కలు చెబుతున్నాయి.. రైతులకు పెట్టుబడి సాయం చేయాలన్న ఉద్దేశంతో 'రైతుబంధు' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నారు. ఏడాదికి రూ.14 వేల కోట్లకు పైగానే ఖర్చవుతోంది. దీనికి ఎలాంటి పరిమితులు లేవు. వందల ఎకరాలున్నా ఆర్థిక సాయానికి అర్హు లే. పరిమితి విధించాలంటూ చాలాకాలం నుంచి డిమాండ్లు ఉన్నా పట్టించుకోవడం లేదు. మంత్రి మల్లారెడ్డి కూడా తనకు 600 ఎకరాలున్నాయంటూ ప్రకటించారు. ఇలాంటి మోతుబరికి ఇవ్వడం అవసరమా? అన్న ప్రశ్నలున్నాయి. అయినా ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. రైతుబంధును ఎలాగైనా ముందుకు నడిపించే పట్టుదలలో వ్యవసాయ రంగానికి సంబంధించిన ఇతర సబ్సిడీ పథకాలను కొండెక్కించి, రైతు బంధుకు మళ్లిస్తోంది. రైతులకు రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.5,225 కోట్లను ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు రూ.37 వేల లోపు అప్పు ఉన్న లక్ష మంది రైతులకు మాఫీ చేసింది. చెప్పిన అందరికీ చేయాలంటే ఇంకా రూ.5000 కోట్లు కావాలి. రైతు బీమాకు రూ.1200 కోట్లను ఖర్చు పెట్టారు. రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తుకు ఏడాదికి రూ.12 వేల కోట్లను వెచ్చించాల్సి వస్తోంది. ఉచిత విద్యుత్ గతంలోనూ ఉన్నా 24 గంటల విద్యుత్ అందుతోంది కేసీఆర్ హయాంలోనే. దాంతో ఉచిత విద్యుత్ భారం ప్రభుత్వంపై పలు రెట్లు పెరిగింది. 10 బోర్లు ఉన్న పెద్ద రైతులకు కూడా ఉచిత విద్యుత్తు అందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్న ఉదయి స్తోంది. పేద యువతుల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి కింద ఏటా 3 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. కేసీఆర్ కిట్లకు రూ.1100 కోట్లు, ఆసరా పెన్షన్లకు 12 వేల కోట్లు ఖర్చవుతోంది. కేసీఆర్ సొంత పథకాల విలువే రూ.45 వేల కోట్లు దాటుతోంది. రేషన్ బియ్యం సబ్సిడీకి కూడా ప్రభుత్వం ఏటా వందల కోట్లు ఖర్చు చేస్తోంది. హుజూరాబాద్ ఎన్నికలకు ముందు ప్రకటించిన దళితబంధు మరో ఉచిత నగదు పంపిణీ పథకం గా చూడాలి. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల నగదును పంపిణీ చేస్తామని చెప్పారు.

హుజూరాబాద్‌లో రూ.2000 కోట్లను పంపిణీ చేశారు. రాష్ట్రమంతటా అడిగిన వారికి కాదనకుండా అమలు చేస్తామన్నారు. అలా ఇవ్వాలంటే రూ.1.70 లక్షల కోట్లు అవసరమవు తాయని అంచనా వేస్తున్నారు. ఎస్సీల మాదిరిగానే ఎస్టీలు, బీసీలు, ఈబీసీలు, మైనారిటీలకూ అమలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. కార్యరూపం దాల్చితే రాష్ట్ర ప్రభుత్వం అప్పుల బాట పట్టాల్సిందే.



# బీబీసీ డాక్యుమెంటరీపై జేఎన్‌యూలో వివాదం

### జేఎన్‌యూలో రెండు విద్యార్థి సంఘాల మధ్య రాళ్ల దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు

**న్యూఢిల్లీ జనవరి 26 (ప్రజా మంటలు):** ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో బీబీసీ డాక్యుమెంటరీపై వివాదం తలెత్తింది. డాక్యుమెంటరీ ప్రదర్శన సందర్భంగా రాళ్లు రువ్వడంతో జేఎన్‌యూఎస్‌యూలో కలకలం రేగింది. ఇంతలో, విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వసంత్‌కుంజ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అర్ధరాత్రి ప్రదర్శనలు నిర్వహించారు. పోలీసులకు జోక్యంతో విద్యార్థులు తమ నిరసనను విరమించారు. జేఎన్‌యూఎస్‌యూ ప్రెసిడెంట్ ఐషి ఘోష్ మాట్లాడుతూ, 25 మందిపై ఫిర్యాదు చేశామని, విచారణ చేస్తామని పోలీసులు హామీ



ఇచ్చారని, గాయపడిన వారు కూడా చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్‌లో వాంగ్మూలం ఇస్తారని ఐషి ఘోష్ తెలిపారు. జేఎన్‌యూ అడ్మినిస్ట్రేషన్‌కి కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ప్రస్తుతానికి మేము నిరసనను విరమిస్తున్నాము, దీనిపై దర్యాప్తు చేయాలని పోలీసు పరిపాలనకు విజ్ఞప్తి చేస్తున్నాము.

నిజానికి, ప్రధాని మోదీ పై గుజరాత్ అల్లరుల ఆధారంగా రూపొందించిన వివాదాస్పద బీబీసి డాక్యుమెంటరీపై వామపక్షం మరియు జె ఎన్ యు పరిపాలన విభాగాధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ఏబీవీపీ, వామపక్ష విద్యార్థుల మధ్య రాళ్ల దాడి జరిగింది. మరోవైపు జేఎన్‌యూ క్యాంపస్‌లో విద్యుత్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. రాళ్ల దాడి తరువాత, ఆగ్రహం చెందిన విద్యార్థులు వసంత్ కుంజ్ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసన చేపట్టారు. ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు, ఢిల్లీ పోలీస్ సెంట్రల్ కంట్రోల్ రూమ్ వర్గాల సమాచారం ప్రకారం, గందరగోళం నేపథ్యంలో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. వాస్తవానికి, జె ఎన్ యు స్టూడెంట్స్ యూనియన్ ప్రైమ్‌పై వివాదాస్పద బీబీసి డాక్యుమెంటరీ ప్రతిపాదిత ప్రదర్శనను నిర్వహించలేకపోయింది. యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థి సంఘం కార్యాలయానికి విద్యుత్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్‌ను కట్ చేసిందని విద్యార్థులు ఆరోపించారు. అందుకని, అతను తన మొబైల్ ఫోన్ మరియు ల్యాప్‌టాప్‌లో డాక్యుమెంటరీని చూశారు. యూనివర్శిటీలోని విద్యుత్ సరఫరా లైన్‌లో తీవ్రమైన లోపం ఉందని పేరు చెప్పకూడదని జె ఎన్ యు పరిపాలన అధికారి ఒకరు తెలిపారు. దానిపై విచారణ చేస్తున్నాం. త్వరలోనే పరిష్కరిస్తామని ఇంజినీరింగ్ విభాగం చెబుతోంది. ఈ డాక్యుమెంటరీని చూసేందుకు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ కార్యాలయం వెలుపల గుమిగూడిన విద్యార్థులు తమ ఫోన్‌లలో చూస్తుండగా రాళ్లతో దాడి చేశారని పేర్కొన్నారు. అయితే, అలాంటి ఘటనేమీ పోలీసులకు ఫిర్యాదు చేయలేదని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. విద్యార్థుల ఆరోపణలు మరియు ఆరోపణలపై విశ్వవిద్యాలయ పరిపాలన నుండి తక్షణ అధికారిక ప్రతిస్పందన లేదు. ఈ కార్యక్రమానికి విద్యార్థి సంఘం తన అనుమతి తీసుకోలేదని, దానిని రద్దు చేయాలని సోమవారం ఆయన అన్నారు. ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఎన్ సాయి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లలో డాక్యుమెంటరీని ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని వీక్షించడానికి మరియు పంచుకోవాలని పేర్కొన్నారు.







# గణతంత్ర దిన వేడుకల చిత్రమాలిక















జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్





# ఎస్ఎస్ఎస్ఎం డి జి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల జనవరి 26 (ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఎస్ఎం డి జి స్కూల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విద్యార్థులచే ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జాతీయ నాయకుల మరియు వివేకానంద స్వామి, సైనిక దుస్తుల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థులు ప్రముఖ వైద్యులు తాటిపాముల సురేష్,కె. భూమేశ్వర్ ,బి.సజన్ కుమార్ పోషకులు ఎం.రవి కుమార్ తదితరులు విచ్చేసి విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోషకులు, తదితరులు పాల్గొన్నారు.




(ఫైల్ ఫోటో)



# తండ్రి కూతుళ్ళలా ఉన్నాం

## ప్రెస్ మీట్‌లో ఆమె మాటలు నాకు భాద కల్పించాయి - ఎమ్మెల్యే సంజయ్

### పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి రాజీనామాపై స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 26 (ప్రజా మంటలు):** జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి రాజీనామా నిర్ణయం తనకు చాలా బాధ కలిగించిందని ఎమ్మెల్యే సంజయ్ ప్రకటించారు. ఇన్నాళ్లు తండ్రి కూతుర్లలా ఉన్నామని, ఆమెకు మంచి భవిష్యత్ ఉందని ఎన్నో సార్లు చెప్పాననీ, గత కొన్ని నెలలుగా చైర్మన్ పై కౌన్సిలర్లు అసంతృప్తి చెందినా సర్ది చెప్పాం అని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. ఇటీవల కౌన్సిలర్లు అవిశ్వాసం అంశం తీసుకువచ్చినా తోసిపుచ్చాననన్నారని, ఈ విషయంపై కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు దృష్టికి తీసుకువెళ్లానన్నానీ, కౌన్సిలర్ల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు, నేను స్వయంగా చైర్ పర్సన్ భోగ శ్రావణికి కాల్ చేసి తెలిపినా హాజరు కాలేదని ఆయన చెప్పుకొచ్చారు.

## జాతీయ వార్తలు

# 'త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తే ఆర్పీజీలతో పేల్చివేస్తాం'

## - పంజాబ్ ముఖ్యమంత్రికి బెదిరింపు



**చండీగఢ్ జనవరి 26 (ప్రజా మంటలు):** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ను చంపేస్తానని ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్ను బెదిరించాడు. గణతంత్ర దినోత్సవం రోజున పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తే, ఆతని పై దాడి చేస్తామని ఉగ్రవాది పన్ను బెదిరించాడు. మరోవైపు బెదిరింపులు రావడంతో ముఖ్యమంత్రి మాన్ భద్రతను పెంచారు. ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ఖలిస్థాన్ అనుకూల వేర్పాటువాద సంస్థ సిక్కుల కోసం న్యాయానికి స్వయం ప్రకటిత నాయకుడు. విదేశాల్లో ఉంటూ పంజాబ్, హర్యానాలలో తీవ్రవాద కుట్రలు పన్నేందుకు, అశాంతి సృష్టించేందుకు పన్నూ పనిచేస్తుంటాడు. పటియాలాలో ఖలిస్థాన్ వ్యతిరేక కవాతులపై ఖలిస్తాన్ మద్దతుదారులు హింసాత్మక ఘర్షణలు మరియు దాడుల్లో కూడా పన్నూ పాల్గొన్నాడు. ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ముఖ్యమంత్రిని బెదిరిస్తూ వీడియో విడుదల చేశాడు. ఇది మాత్రమే కాదు, భటిండాలో ముఖ్య మంత్రి మాన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయబోతున్న మైదానం గోడలపై ఖలిస్తాన్‌కు అనుకూలంగా నినాదాలు వ్రాయబడ్డాయి. ఇది కాకుండా, సి ఐ ఎస్ ఎఫ్ బటిండా క్యాంపస్, ధ్గఘ్లాన్ బటిండా మరియు రంజిత్ సింగ్ టెక్నికల్ యూనివర్సిటీ వెలుపల కూడా ఖలిస్తాన్ జిందాబాద్ నినాదాలు వ్రాయబడ్డాయి.




## శాతవాహన హైస్కూల్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యమాలిక






# 18 ఏళ్లలోపు అమ్మాయి పెళ్లిని రద్దు చేయలేం

## - కర్ణాటక హైకోర్టు

**బెంగలూరు జనవరి 26 (ప్రజా మంటలు):** 18 ఏళ్లలోపు అమ్మాయి పెళ్లిని రద్దు చేయలేమని కర్ణాటక హైకోర్టు తీర్పునిచ్చింది. దీనికి సంబంధించి గతంలో ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ధర్మాసనం కొట్టివేసింది. ఈ వ్యవహారంపై ఇటీవల ఓ బాలిక దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీబీ వరాలే, జస్టిస్ ఎస్ విశ్వజిత్ శెట్టి ఈ ఆదేశాలు జారీ చేశారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 5(3) ప్రకారం వరుడి వయస్సు 21 ఏళ్లు, పెళ్లి పిల్ల వయసు 18 ఏళ్లు ఉండాలని ధర్మాసనం పేర్కొంది. వివాహానికి 18 ఏళ్లు నిండాలనే నిబంధనను చట్టంలోని సెక్షన్ 11 నుంచి మినహాయిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. వివాహాన్ని రద్దు చేయడంతో పాటు, వాస్తవాలు తప్పనిసరిగా సెక్షన్ 5 మరియు రూల్స్ 1, 4 మరియు 5కి విరుద్ధంగా ఉండాలి. కాబట్టి ఈ సందర్భంలో వివాహాన్ని రద్దు చేయడం వర్తించదు. కుటుంబ న్యాయస్థానం దరఖాస్తును స్వీకరించి, హిందూ వివాహ చట్టం ప్రకారం వధువు వయస్సు 18 సంవత్సరాలు ఉండాలని మరియు ఈ కేసులో వధువు వయస్సు 16 సంవత్సరాల 11 నెలల 8 రోజులు అని చెప్పడం ఇక్కడ పేర్కొనాలి. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ఈ వివాహం చెల్లదని కోర్టు పేర్కొంది. కుటుంబ న్యాయస్థానం జనవరి 8, 2015న వివాహాన్ని రద్దు చేయాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై భార్య సుశీల హైకోర్టులో అప్పీలు చేశారు.

## కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల 26 జనవరి (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్



కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ జి. రవి, జిల్లా ఎస్పీ సింధు శర్మ,జిల్లా జడ్జి వీరయ్య, అడిషనల్ కలెక్టర్ మకరంద్, జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, ఎంపీపీలు స్వర్ణలత,రాజమణి గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ఉప్పొంగేలా పోలీస్ కబాత్ విద్యార్థులు, చిన్నారులు, సాంస్కృతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

## కేయూ న్యాక్ గ్రేడింగ్ కొరకు కృషి చేయాలి

### వైస్ ఛాన్సలర్

**హన్మకొండ 26 జనవరి (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. రమేష్, 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం హాజరైన




ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడుతూ.... కాకతీయ యూనివర్సిటీ న్యాక్ గ్రేడింగ్ కొరకు ఉద్యోగులు, విద్యార్థులు సమిష్టి కృషి చేయాన్నారు. ఉద్యోగుల సమస్యలు ఒక్కటి ఒక్కటిగా పూర్తి చేస్తునట్లు తెలిపారు. కోవిడ్ తరువాత అకాడమిక్ ఇయర్ సాధారణ నియంత్రణలో వచ్చిందన్నారు. పరిశోధకుల కొరకు పిహెచ్.డి ప్రవేశాలు పూర్తి చేసే దిశగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ లో బాలికల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వివిధ ప్రభుత్వ సంస్థలకు వసతి గృహాల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపినట్లు, మంచి పురోగతి ఉన్నట్లు తెలిపారు. ఎన్‌సిసి కాడేట్ ల గౌరవ వందనం స్వీకరించారు, ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటిల విజేతలకు బహుమతులు అందచేసారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాస రావు తో పాటు పాలకమండలి సభ్యులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య టి మనోహర్, డాక్టర్ సుమతి ఉమా మహేశ్వరి, డాక్టర్ జి నాగేంద్ర బాబు, డాక్టర్ గుండాల మదన్, డాక్టర్ బి చంద్రమౌళి, డాక్టర్ సీతారం తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధుకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పృథ్వి రాజు సంయోజకులుగా వ్యవహరించారు.

## సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్, స్టేషనరీ పంపిణీ

**జనగామ జనవరి 26 (ప్రజామంటలు):** జనగామ మండలం చౌడారం గ్రామంలోని జడ్.పి. ఎస్.ఎస్. పాఠశాలలో నెల్లుట్ల నరసింహారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు నెల్లుట్ల ప్రీతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్లు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎగ్జామ్ ప్యాడ్లు, పుస్తకాలు పరీక్షల



సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాసారపు కర్ణాకర్, గ్రామ సర్పంచ్ ముక్క రాజయ్య, పంచాయతీ సెక్రటరీ కన్న రాజు, హెడ్మాస్టర్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నిట్ (వరంగల్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హన్మకొండ 26 జనవరి( ప్రజామంటలు):** నిట్ (వరంగల్) లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి.




రమణారావు.. నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్ రావు, ఎన్సిసి డీన్స్ కల్నల్ దేవేందర్ రావత్, నిట్ ఫ్యాకల్టీ, సిబ్బంది మరియు విద్యార్థులు సమక్షంలో ఉదయం 07:45 గంటలకు జెండాను ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్ నిట్ కళాశాల నుంచి సమాజానికి అందించిన ముఖ్యమైన అభివృద్ధి, సహకారాల గురించి ప్రసంగించారు. భారత జాతి కీర్తికి మనమందరం తోడ్పాటు అందించడం చాలా ముఖ్యమని అన్నారు. నిట్ విద్యార్థులు, భద్రతా సిబ్బంది మార్చ్ ఫాస్ట్ లో నిర్వహించారు. నిట్ కళాశాల లోని వివిధ క్లబ్‌ల విద్యార్థులు యోగా, పిరమిడ్‌లు మరియు వే-పోల్స్ తదితర కార్యకలాపాలను ప్రదర్శించారు. నిట్ ఉద్యోగులు చేసిన ప్రత్యేక సహకారాలకు డైరెక్టర్ ప్రోత్సాహక సర్టిఫికెట్‌లను అందజేశారు.

## జిల్లా ప్రజలకు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల జనవరి 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయం నందు 74వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ%ా%. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జిల్లా



ప్రజలకు 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్నట్లు ఆవిడ పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలి, స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బత్తిని అరుణ, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, జెడ్పీ సీఈవో రామానుజన్ చార్యులు, పిఆర్ఈఈ రెహ్మాన్, జిల్లా పరిషత్ సిబ్బంది మరియు పంచాయితి రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామలో గణతంత్ర దినోత్సవ సంబరాలు

**జనగామ జనవరి 26 (ప్రజామంటలు):** ఘనంగా 74వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు, జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య, జనగామ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీతారాం తో కలిసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా జడ్జి కె. శైలజ, సీనియర్ సివిల్ జడ్జి పి. ఆంజనేయులు, పృధ్విరాజ్ డిటి జూనియర్ సివిల్ జడ్జి, నర్మద అడిషనల్ సివిల్ జడ్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవల్లి కృష్ణారెడ్డి, లింగాల గణపురం జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జనగామ పుర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్య, రైతు సంక్షేమం ,కంటి వెలుగులు, రైతు బీమా, మత్స్యశాఖ ,వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ, పశువర్ధక శాఖ, మిషన్ కాకతీయ, భూగర్భ జల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణకు హరితహారం, పట్టణ పేదరిక నిర్మూలన శాఖ, టైలరింగ్, కుట్టు శిక్షణ మిషన్ల పథకం, స్త్రీ నిధి రుణాలు, ఆసరా పెన్షన్లు, బ్యాంకు లింకేజీలు, ఫామ్ ఫుడ్ ప్రాసెసింగ్, వరి ధాన్యం కొనుగోలు, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తుల సంస్థలు, దళిత బంధు, గ్రామపంచాయతీలు, సహకార శాఖ, విద్యుత్ శాఖ, సంక్షేమ శాఖలు, తదితర అభివృద్ధి పురోగతిపై ప్రసంగిస్తూ జిల్లాను అన్ని శాఖలలో అందరి సహకారంతో ముందుకు తీసుకు వెళుతున్నామనీ చెప్పారు. జిల్లా ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలను



తిలకించి,జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయ డైరీ పాల ఉత్పత్తుల స్టాల్ ను సందర్శించి స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, జిల్లా పుర ప్రముఖులు విద్యార్థిని, విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వసంతం పంచమి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

**మెట్ పల్లి జనవరి 26 (ప్రజామంటలు):** మెట్ పల్లి మార్కండేయ మందిరంలో వసంతం పంచమి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజ ఉత్సవాలు గణపతి పూజ నిత్య హెూమము అనంతరము శివ కళ్యాణం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పద్మశాలి నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. గతంలో ఎమ్మెల్యే నిధులు ఎంపీ కవిత నిధుల నుండి మంజూరు చేసి ఈ కళ్యాణ మండపానికి సహకరించిన ఎమ్మెల్యేకు పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పద్మ శాలి కళ్యాణ మండపానికి అప్పటి ఎంపీ కవిత ఎమ్మెల్యే కోట నుండి నిధులు కేటాయించడం జరిగిందని మరికొంత నిధులు కేటాయించి ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు,



పట్టణ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం, ఉపాధ్యక్షులు సంకుఆనంద్ ప్రధాన కార్యదర్శి బీమనాథ్ సత్యనారాయణ, కోశాధికారి బేతుభాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి ఉమారాణి సహదేవ్, గుంటుక విష్ణు జోగా రాజా గంగారాం, వడ్డేపల్లి చిన్నయ్య, 24 వార్డు పద్మశాలి సేవా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పోపా సభ్యులు మరియు కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్డియక్ అరెస్ట్ వేళలో సీపీఆర్ ఒక సంజీవని

### సీపీఆర్ అవగాహన సదస్సులో వైద్యనిపుణులు

### గాంధీ అలుమ్నిలో సీపీఆర్ అవేర్నెస్ ప్రోగ్రాం ప్రారంభం

**సికింద్రాబాద్ జనవరి 26 (ప్రజామంటలు):** గుండె పోటు సాధారణంగా మారిన ఈ రోజుల్లో సీపీఆర్ పద్ధతిని ఉపయోగించి అంబులెన్స్ వచ్చేలోపు మనిషి ప్రాణం పోకుండా కాపాడవచ్చని పలువురు వైద్య నిపుణులు పేర్కొన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్నీ అసోషియేషన్, గ్లోబల్ అలియన్స్, అమెరికన్ హర్ట్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి ఆవరణలోని అలుమ్నీ భవనంలో మూడు రోజుల కమ్యూనిటీ హ్యాండ్స్ ఆన్ కార్డియో పల్మనరీ రిసక్టేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. 500 మంది వివిద విభాగాలకు చెందిన సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, వాలంటీర్లకు సీపీఆర్ చేసే పద్ధతి గురించి ట్రైనింగ్ ఇచ్చారు. కార్డియక్ అరెస్ట్ అయిన వారి ఛాతీపై రెండు చేతులు భిగించి 120 సార్లు, 5 సెం.మీ లోతుకు తగ్గకుండా, ఆగకుండా నొక్కడం వలన ఆగిన గుండె తిరిగి కొట్టుకోవడం ఆరంభమై, మెదడుకు ఆక్సిజన్ అందుతుందన్నారు.దాని వలన ఆసుపత్రికి పోయే లోగా సదరు వ్యక్తిని ప్రాణగండం నుంచి తప్పించవచ్చున్నారు. ఒక్కో బ్యాచ్ కు గంట పాటు సీపీఆర్ ఎలా చేయాలో ప్లాస్టిక్ మనిషి బొమ్మలతో చేయించి చూపించారు. సీపీఆర్ పద్దతి సమాజంలో ప్రతి ఒక్కరికి



తెలిసి ఉండాలని, ఏ క్షణం గుండె ఆగిపోతుందో తెలియని రోజులివి అని, అందుకే ఇది సోషల్ అవేర్నెస్ కింద స్వచ్ఛందంగా చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. సీపీఆర్ తెలిసిన వ్యక్తి ఆక్షణాన ఒక డాక్టర్ తో సమానమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సురకంటి రవీందర్, డా. కొల్లిపర రాజశేఖర్, డెన్నిస్ మెకాలీ (చికాగో), అలుమ్ని ప్రతాప్ రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ అవగాహన శిభిరం మరో రెండు రోజుల పాటు కొనసాగనుంది.

## జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఎస్పీ సింధు శర్మ

**జగిత్యాల జనవరి 26 (ప్రజామంటలు):** 74 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ,.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా నిర్దేశం చేశారు అని రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ ,సమానత్వం ,సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ



యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్, రవీంద్ర రెడ్డి, రవీంద్ర కుమార్, ఆర్ఐ లు వామన మూర్తి, నవీన్, సి.ఐ లు కిషోర్, కృష్ణకుమార్, ఆర్ఎస్ఐ లు హెడ్ క్వార్టర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలో తహశీల్ ఆఫీస్ దగ్గర ఎమ్మార్వో జెండా ఎగరవేయడం, పోలీస్ గౌరవ వందనం చేయడం జరిగింది. ఎంపీడీవో ఆఫీస్, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు





గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాగజ్ నగర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జెండా వందనంలో పాల్గొని ప్రసంగించిన విశ్రాంత అధికారి, రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల జనవరి 26 (ప్రజామంటలు):** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ జెన్‌లో రిపబ్లిక్ డే సంబరాలు

**హుజూరాబాద్ జనవరి 26 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని నెక్స్ట్ జెన్ పాఠశాలలో గురువారం రిపబ్లిక్ డే ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా నుండి






డీసీఎం కాంప్లెక్స్ ద్వారా తిరిగి పాఠశాలకు చేరుకున్నాకా, పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తిరంగ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన పిరమిడ్స్ అందరినీ ఆకట్టుకుంది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పాఠశాల విద్యార్థినులు జండా రంగులు ధరించి చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఆ తర్వాత రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ భారతదేశానికి సంబంధించి జాతీయ పండుగలో భాగంగా రిపబ్లిక్ డేని జరుపుకోవడం మన ఆనవాయితీ అని, స్వతంత్ర సమరయోధులను, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగాన్ని రచించడానికి కృషిచేసిన బిఆర్ అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన తీరుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

.

## జెండా ఆవిష్కరణను ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారి

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రధాన ఆకర్షణ నిలిచింది. ఈ చిన్నారి సంవత్సరం కూడా నిండని చిన్నారి. గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం జెండావిష్కరణను ఆద్యంతం ఆసక్తికరంగా చూడడం అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందిని, ప్రెస్ మిత్రులను సైతం మంత్రముగ్ధలను చేసింది.



## పెంబర్తి విద్యార్థులకు "అభినందన" సోషల్ సర్వీస్ సొసైటీ బహుమతులు

**జనగామ జనవరి 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలలో విజేతలైన విద్యార్థులకు "అభినందన" సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు అయిలా




సోమనర్సింహా చారి బహుమతులను అందజేశారు. వివిధ పోటీల్లో పాల్గొన్నవారికి 200 బహుమతులను అందజేశారు. కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి. కృష్ణ విద్యార్థులకు పాటలు పాడి అప్పటికప్పుడే తర్ఫీదు చేయంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు జయశ్రీ, ఎస్ఎంసి చైర్మన్ సంకటి రమేష్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని కృష్ణ నగర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న శ్రీశాంత్ యూత్ సభ్యులు నవీన్, ప్రణయ్, మహేందర్, నిఖిల్, సల్మాన్, వినయ్

### విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థలలో
## గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల జనవరి 26 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర వేడుకల సందర్భంగా





విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కాంతారా వేషధారణ గ్రామంలో అందరిని విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. పాల్గొన్న గ్రంధాలయ పాఠకులు, సిబ్బంది

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖిలా గడ్డపై
## జాతీయ జెండా ఎగరవేయకపోవడం బాధాకరం

**-జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జీ మద్దెల నారాయణ**

**జగిత్యాల జనవరి 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి పురాతనమైన ఖిలా గడ్డపై ప్రతి ఏటా జాతీయ జెండా ఎగరవేస్తారని ఈ గణతంత్ర దినోత్సవం జరపక పోవడం తో బాధాకరమని జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ మద్దెల నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మధ్యలో నారాయణ మాట్లాడుతూ... ఖిలా గడ్డలో జాతీయ జెండా ఎగరవేస్తుందనుకొని జిల్లా నలుమూల నుండి ప్రజలు రావడం నిరుత్సాహంగా తిరిగి వెళ్లడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వచ్చినప్పుడు నుండి పర్యాటక కేంద్రంగా గుర్తించి దీనిని జెండా వందనానికి యంత్రాంగం కేటాయించడం జరిగింది జిల్లా మినిస్టర్ గానీ కలెక్టర్ ఎస్పీ,ఎమ్మెల్యే లు ఎన్నో సందర్భాలలో ఇక్కడ అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈరోజు అదనపు ఖర్చుతో కూడిన అప్పటికప్పుడు షెడ్లు వేసి వెంటనే తొలగించడం జరిగింది కనీసం జిల్లా అధికారులు గానీ, కలెక్టర్ గానీ, ప్రజా ప్రతినిధులు గాని, ముందు జాగ్రత్తగా ఎందుకు ఆలోచించలేదని ప్రజలు విచారం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ముందస్తు ఆలోచన లేకుండా టీవీ లో గాని, పేపర్లో గాని ఎందుకు సమాచారాన్ని ప్రజలకు చేరవేయలేదు. బంగారు తెలంగాణ అని టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ పార్టీగా మార్చిన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రజలను ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అతని ఇష్టం వచ్చినట్టుగా రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీగా మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను పక్కకు నెట్టి తెలంగాణ ప్రజల ఆశయాలపై తను ఇష్టం వచ్చినట్లు సొంత నిర్ణయంతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నట్లు దీన్ని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి మద్దెల నారాయణ తీవ్రంగా ఖండించారు. ఇట్లాంటి వారికి రాబోయే రోజుల్లో ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని, తుగ్లక్ పాలన అంతమందించాలని జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మద్దెల నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు బింగి నరేష్ పాల్గొన్నారు.

# దేవాలయాలల్లో రాజకీయాలు తగవు

**కార్పొరేటర్ సుచిత్ర**

**సికింద్రాబాద్ రాంగోపాల్ పేట్ డివిజన్ 26 జనవరి (ప్రజామంటలు):** దేవాలయాలల్లో రాజకీయాలు చేయరాదని బీజేపీ రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. లష్కర్ లో ప్రసిద్ధ గాంచిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు గురువారం కోటి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్ అయిన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆలయ అధికారులు రాజకీయ చేయడం తగదని విమర్శించారు. గతంలో కూడా పలుమార్లు ఇదేవిధంగా వ్యవహరించారని ఆమె వెల్లడించారు. పలుమారు అధికారుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని అయినా కూడా మహంకాళి ఆలయ అధికారులలో ఎలాంటి మార్పు రాలేదని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన తలసానికి ఇంటికి అర్చకులు, వేద పండితులు, అధికారులు వెల్లి మరీ ఆహ్వానమిచ్చారు. పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు ఆహ్వానం పలికారు కానీ ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక కార్పొరేటర్ అయిన తనకు(సుచిత్ర) మాత్రం ఎలాంటి ఆహ్వానం లేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల తీరు మారకపోతే దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికి, కమిషనర్ లతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆలయ అధికారులు,




ఈవో తమకు ఆహ్వానం ఇవ్వకపోయినా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు తమకు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి జనవరి 26 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తాహ సిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తాసిల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ ఆవిష్కరించగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దాస సుధాకర్. ఏవో కార్యాలయంలో వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి మహిళా సమైక్య భవనంలో ఏపీఎం మట్టల సంపత్, ప్రాథమిక సహకార సంఘంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. టిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేయగా జెడ్పిటిసి గీకూరు రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అలాగే ఇందుర్తి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి, జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు ప్రభుత్వ వసతి గృహంలో వార్డెన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతపూల నరేందర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతపూల అంజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎస్కే సిరాజ్ పాష, సుతారి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కనకం యాదయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చెల్పూరు విష్ణుమాచారి, అంగడి బజార్లో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను అధ్యక్షులు గాదె రఘునాథ్ నాథ్ రెడ్డి, ఎగరవేశారు అనంతరం విద్యార్థులకు నోట్బుక్లు పెన్నులు స్వీట్లు పంపిణీ చేసిన గౌరవాధ్యక్షులు కాంతాల శ్రీనివాసరెడ్డి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ అందస్వరూప జాతీయ జెండాను ఎగరవేశారు. చావడి వద్ద ఎంపీటీసీ అందె స్వప్న జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు ముందు బ్యాంకు సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేశారు అక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానీయుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు అలాగే చిన్నారుల నృత్యాలతో గ్రామంలో సందడి నెలకొంది గుణుకుల పల్లె గ్రామంలో గునుకులపల్లి సర్పంచ్ గుణుకుల అమూల్య గ్రామ సచివాలయం ముందు జాతీయ జెండా







ఎగురవేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగురవేయగా ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు కుల సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు యువకులు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ అధికారులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో రిపబ్లిక్ డే వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 26 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో 74 వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రి ఆవరణలో వైద్యులు, వివిధ విభాగాల సిబ్బంది తిరంగా జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలోని మెయిన్ బిల్డింగ్ వద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరోనా పాండమిక్ లో ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఆసుపత్రిలోని సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది చక్కగా పనిచేస్తున్నారంటూ....జీడీఎక్స్ కంపెనీ ప్రతినిధులు రవికుమార్, శివాజీ, బాబురావు, ఆర్ఎంవో రాము లను సూపరింటెండెంట్ అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ లు డా. శోభన్ బాబు, డా. నర్సింహారావు నేత, ఆర్ఎంవోలు డా. జయకృష్ణ, డా. వెంకటరమణ, డా. రాము, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సొసైటీ అవార్డు, శుభాభినందనలు

**గొల్లపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో ఉత్తమ రైతు సేవలు అందించినందుకు గాను మన ప్రియతమ నాయకుడు డా. సుంకిసాని రాజసుమన్ రావు (చైర్మన్ ప్యాక్స్



గొల్లపల్లి) నాయకత్వంలో మన గొల్లపల్లి సహకార సంఘానికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సొసైటీ అవార్డును అందుకున్నందుకు మా రైతు సోదరులందరికీ శుభాభినందనలు.



నూతన గ్రామపంచాయతీ కి భూమి పూజ చేసిన గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, మరియు పాలకవర్గం

### గొల్లపల్లి మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు

**గొల్లపల్లి జనవరి 26 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో 75 భారత గణతంత్ర వేడుకల గురువారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో, కుల సంఘాలు, యువజన రైతు, కార్మిక, మహిళ



సంఘాల కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ కార్యాలయాలలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుంకుసాని రాజ సుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య, వైఎస్ ఎంపిపి సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్, ఏఎంసీ చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, సర్పంచ్ మూస్కు నిశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్, తాసిల్దార్ మధు, ఎంపీడీవో నవీన్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో, సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఆవరణంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పాల్గొన్న ఎంపీపీ సారా బుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్, ఎంపీడీవో పద్మావతి, ఎమ్మార్వో గుత్తికొండ సదానందం, ఏఎస్ఐ రుద్రారపు కొమురయ్య, పోలీస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది



### రెడ్డి సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి జనవరి 26 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రెడ్డి రెడ్డి సంఘం అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులు పెనులు అందజేయడం జరిగింది గ్రామస్తులతోపాటు రెడ్డి కుల బంధువులకు స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర వేడుకల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి గునుకుల రాజిరెడ్డి ఉపాధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు గాదె రఘునాథ్ రెడ్డి గురుకుల గణపతి రెడ్డి రవీందర్ రెడ్డి బజారు శ్రీనివాస్ రెడ్డి దుర్గింటి జనార్దన్ రెడ్డి ఉప సర్పంచ్ పోషయ గ్రామ కార్యదర్శి శ్రావణ్ వార్డు సభ్యులు కొమ్మెర భూపతిరెడ్డి, గునుకుల విజయ శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు, రెడ్డి సంఘం సభ్యులు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో నెల నిండని ఓ చిన్నారి చేతిలో జాతీయ జెండాతో ఈ దృశ్యం. దేశభక్తి కి ప్రతీక.



### సర్పంచ్ శ్రీపతిబాపుకు
## విశ్రాంత ఉద్యోగుల అభినందన, సన్మానం

**మహాదేవపూర్ జనవరి 26 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సర్పంచ్ శ్రీపతి బాపు ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాల యంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వ ర్యంలో సర్పంచ్ శ్రీపతి బాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి విక్రమ్ సింగ్ శ్రీపురం రాజేశ్వరరావు అంకమ్మ, మెరుగు వెంకయ్య, కడప రాజయ్య విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## నిరాశ్రయుల మధ్య రిపబ్లిక్ డే వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏండ్లు గడిచినా ఇంకా అనాధలు, అభాగ్యులు, నిరాశ్రయులు రోడ్ల ఫుట్ పాత్ లపైనే దుర్భర జీవితం గడపడం ఘోరమని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ అన్నారు. గురువారం సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ ల వద్దకు వెళ్ళిన ఫౌండేషన్ నిర్వాహకులు, వాలంటీర్లు అనాధలకు, నిరాశ్రయులకు జాతీయ జెండాలను అందించి రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. వారికి పలు తినుభండారాలను అందించారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి వీరిని శాశ్వత చర్యలు తీసుకొని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, వాలంటీర్లు ఇఫ్రాన్, అఖిల్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర వేడుకలు

**సైదాపూర్ మండలం జనవరి 26 (ప్రజామంటలు):** బొమ్మకల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టి ప్రత్యూష ఎంపిటిసి ఏరుకొండ ఇందిర, ఇన్చార్జి ఎంపీ ఓ చంద్రశేఖర్ జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ రామకృష్ణ, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.





జగిత్యాల జిల్లాలో విషాదం వెల్గటూర్ మం. గుల్లకోటలో తల్లి కూతుళ్ళ ఆత్మహత్యాయత్నం. అప్పులబాధ భరించలేక బ్లేడ్ తో తమ గొంతు కోసుకుని ఆత్మహత్యకు యత్నించిన బొల్లి లక్ష్మి, కూతురు మహేశ్వరి లు, జగిత్యాల ఆసుపత్రికి తరలింపు.

